నమస్తే తెలంగాణ
హనుమకొండ
10 | వరంగల్, శుక్రవారం 11 అక్టోబర్ 2024 | HANUMAKONDA


పోయిరా గౌరమ్మా.. చల్లగా చూడమ్మా


వెలుగుజిలుగుల నడుమ ఆటాపాట


బతుకమ్మలతో ఓ సెల్ఫీ


తొర్రూరులో బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి


పెద్ద బతుకమ్మ సందర్భంగా అశేషంగా తరలివచ్చిన ఆడబిడ్డలతో పూలజాతరను తలపిస్తున్న హనుమకొండలోని పద్మాక్షి గుండం ప్రాంతం


కురవిలో బతుకమ్మలతో వెళ్తున్న మహిళలు


ఎల్కతుర్తిలో భారీ బతుకమ్మ


ఉర్సు రంగలీలా మైదానంలో..




తొర్రూరు: తోపుడు బండిపై బతుకమ్మ..


భద్రకాళీ దేవాలయంలో..


హనుమకొండలో బతుకమ్మ పేర్చుతున్న ఎంపీ కావ్య

# ఘనంగా సద్దుల బతుకమ్మ
# పుడమి.. పూల వనమై

- గౌరమ్మను గంగమ్మ ఒడికి సాగనంపడంతో ముగిసిన పూల జాతర
- తీరొక్క బతుకమ్మలతో తరలివచ్చిన మహిళలు, యువతులు
- చివరి రోజు ఉత్సాహంగా ఆడిపాడిన ఆడపడుచులు


భద్రకాళీ ఆలయంలో బొట్టుపెడుతున్న మహిళ


నర్సంపేట రూరల్ : భాంజీపేటలో వర్షంలోనూ బతుకమ్మ ఆడుతున్న మహిళలు, చిన్నారులు

పితృ అమావాస్య రోజు ఎంగిలిపూలతో మొదలైన బతుకమ్మ వేడుకలు గురువారం సద్దులతో ముగిశాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎనిమిది రోజుల పాటు కొనసాగిన పూల జాతర గౌరమ్మను గంగమ్మ ఒడికి సాగనంపడంతో పరిసమాప్తమైంది. చివరి రోజు వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. పండుగకు పుట్టింటికి వచ్చిన ఆడపడుచులు ఉదయమే తీరొక్క పూలను తీసుకొచ్చి చూడచక్కని బతుకమ్మలను పేర్చారు. అనంతరం పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. సాయంత్రం కొత్త బట్టలు, బంగారు నగలు వేసుకొని అందంగా ముస్తాబై బతుకమ్మ ఆట స్థలాల వద్దకు చేరుకొని ఉత్సాహంగా ఆడిపాడారు. అనంతరం 'పోయి రావమ్మా గౌరమ్మా.. వచ్చే యేడు మళ్లీ రావమ్మా' అంటూ చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేసి ఒకరికొకరు వాయనం ఇచ్చిపుచ్చుకున్నారు. హనుమకొండలోని పద్మాక్షి గుండం వద్దకు వేలాదిగా మహిళలు తరలిరావడంతో ఆ ప్రాంతమంతా సందడిగా మారింది. ఆడపడుచుల బతుకమ్మ పాటలు, నృత్యాలతో హోరెత్తింది. పలు చోట్ల వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఆడపడుచులు ఆటను కొనసాగించారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. -నమస్తే నెట్‌వర్క్


ములుగులోని తోపుకుంట వద్ద..

## చీకట్లోనే బతుకమ్మ

తొర్రూరు/బయ్యారం/కాశీబుగ్గ/ జనగామ రూరల్, అక్టోబర్ 10 : ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలుచోట్ల విద్యుత్ అంతరాయంతో మహిళలు చీకట్లోనే ఇబ్బందులు పడుతూ బతుకమ్మ ఆడారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని వెంకటాపురంలోని చెరువు వద్ద 2.15 గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. 11కేవీ ఫీడర్‌లో సాంకేతిక సమస్య తలెత్తిందని, సిబ్బంది తక్షణం స్పందించి మరమ్మతులు చేసినట్లు ట్రాన్స్‌కో డీఈ మధుసూదన్ తెలిపారు. అలాగే బయ్యారం మండల కేంద్రంతో పాటు కొత్తపేట గ్రామంలో పలుమార్లు విద్యుత్ అంతరాయం ఏర్పడింది. దీంతో మహిళలు అసహనానికి గురయ్యారు. రంగాపురం గ్రామంలో విద్యుత్ వైర్లు తెగి మంటలు రావడంతో మహిళలు మధ్యలోనే వెనుతిరిగారు. పలు చోట్ల పూర్తి స్థాయిలో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయకపోవడంతో మసక వెలుతురులోనే బతుకమ్మ ఆడారు. ఘాట్‌ల వద్ద సరైన సౌకర్యాలు లేకపోవడంతో నిమజ్జనం చేసేందుకు ఇబ్బందులు పడ్డారు. అలాగే గ్రేటర్ వరంగల్‌లోని 14వ డివిజన్ సుందరయ్యనగర్ 200 ఫీట్ల రోడ్డులో విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో ద్విచక్ర వాహనాల లైట్ల వెలుతురులోనే మహిళలు బతుకమ్మ ఆడారు. రాత్రి 8 గంటల తర్వాత విద్యుత్ రావడంతో మరికొద్దిసేపు ఆడుకొని ఇంటిదారి పట్టారు.


కాశీబుగ్గ : సుందరయ్యనగర్‌లో ద్విచక్ర వాహనాల లైట్ల వెలుతురులో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


కురవిలో ట్రాక్టర్‌లో తీసుకెళ్తున్న అతిపెద్ద బతుకమ్మ




హనుమకొండలోని పద్మాక్షి గుండం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు


జనగామలో బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే పల్లా దంపతులు


భూపాలపల్లిలోని రెడ్డికాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


హనుమకొండలో వాయినం ఇచ్చిపుచ్చుకుంటున్న మహిళలు

## సద్దుల బతుకమ్మ ఏర్పాట్లలో సర్కారు విఫలం : నన్నపునేని

కరీమాబాద్, అక్టోబర్ 10: వరంగల్ నగరంలో సద్దుల బతుకమ్మ ఏర్పాట్లలో రాష్ట్ర ప్రభుత్వం, గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ అధికారులు విఫలమయ్యారని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ విమర్శించారు. వరంగల్ 41వ డివిజన్ పరిధిలోని ఖిలావరంగల్ ప్రధాన ద్వారం వద్ద గురువారం రాత్రి జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకలకు ఆయన హాజరై మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నన్నపునేని మాట్లాడుతూ ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో అట్టహాసంగా నిర్వహించుకునే బతుకమ్మ పండుగ ఏర్పాట్లపై స్థానిక నాయకులు, అధికారులు చిత్తశుద్ధి చూపకపోవడం వల్ల మహిళలు ఇబ్బంది పడ్డారన్నారు. కనీసం ఆట స్థలాలను శుభ్రం చేయకపోవడం, సరిగా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయకపోవడంపై ఆయన మండిపడ్డారు. బీఆర్‌ఎస్ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.


వేదికపై మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నరేందర్


మహబూబాబాద్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


నర్సంపేటలో బతుకమ్మ ఆడుతున్న ఆడపడుచులు

## కాంగ్రెస్ గూండాల దౌర్జన్యం

- నల్లబెల్లిలో బీఆర్‌ఎస్ ఫ్లెక్సీ ధ్వంసం
- ఇరువర్గాల మధ్య ఘర్షణ
- ఎమ్మెల్యే హస్తం ఉన్నట్లు బీఆర్‌ఎస్ నేతల ఆరోపణ

లనల్లబెల్లి, అక్టోబర్ 10 : వరంగల్ జిల్లా నల్లబెల్లి బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం ఎదుట ఉన్న ఫ్లెక్సీని గురువారం కాంగ్రెస్ గూండాలు ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఇరువర్గాల నాయకులు, కార్యకర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. బతుకమ్మ, దసరా ఉత్సవాలను పురస్కరించుకొని బీఆర్‌ఎస్‌తో పాటు అధికార, ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు తమ నేతలతో కూడిన ఫ్లెక్సీలను నల్లబెల్లి మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్లు తదితర ప్రదేశాల్లో ఏర్పాటు చేశారు. అధికార పార్టీ నాయకులు ప్రధాన కూడళ్లలో కాంగ్రెస్ జెండాలను ప్రదర్శించడంతో బీఆర్‌ఎస్ నాయకులు అభ్యంతరం తెలిపారు. దీంతో పోలీసులు వాటిని తొలగించారు. ఈ విషయం తెలుసుకున్న కొంతమంది కాంగ్రెస్ గూండాలు గత ఐదేళ్లుగా బీఆర్‌ఎస్ కార్యాలయం ముందు పార్టీ అధినేత కేసీఆర్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఫొటోలతో ఉన్న ఫ్లెక్సీని ధ్వంసం చేశారు. ఈ నేపథ్యంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ తలెత్తడంతో రూరల్ సీఐ సాయి రమణ నేతృత్వంలో ఎస్సై ప్రశాంత్‌బాబు, సిబ్బంది ఇరువర్గాలను చెదరగొట్టారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బానోత్ సారంగపాణి మాట్లాడుతూ ఏటా ఎలాంటి అవాంతరాలు లేకుండా జరుగుతున్న బతుకమ్మ, దసరా వేడుకలు జరుగుతున్నాయని, కానీ ఈ సారి కాంగ్రెస్ గూండాలు అన్ని గ్రామాల్లోని తమ కార్యకర్తలపై పోలీసులతో దాడులు చేయిస్తూ అక్రమ కేసులు బనాయించేందుకు కుట్రలు పన్నుతున్నారన్నారు. బీఆర్‌ఎస్ ఫ్లెక్సీని ధ్వంసం చేయడాన్ని ఖండించారు. ఫ్లెక్సీ ధ్వంసం వెనుక నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హస్తం ఉన్నట్లు సారంగపాణి ఆరోపించారు.

## సద్దుల సంబురాల్లో అపశృతి

- విద్యుదాఘాతంతో ఒకరు మృతి


యాకయ్య (ఫైల్)

నెక్కొండ, అక్టోబర్ 10: సద్దుల బతుకమ్మ వేడుకలకు వెళ్లిన ఓ వ్యక్తి విద్యుదాఘాతంతో మృతి చెందిన ఘటన వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అలంకానిపేటలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే..గ్రామానికి చెందిన చీకటి యాకయ్య(41) అనే రైతు తన ఏడాది వయసున్న మనుమడిని తీసుకొని సద్దుల బతుకమ్మ వేడుకలకు వెళ్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు సీరియల్ బల్బుల లైన్‌పై పడిపోవడం తో విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. అతడిని రక్షించే ప్రయత్నం చేయగా మనుమడిని విడిచిపెట్టడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. అపస్మారక స్థితికి చేరుకున్న యాకయ్యను నెక్కొండకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. మృతుడికి భార్య లలిత, ఇద్దరు కూతుర్లు స్నేహ, రుచిత ఉన్నారు. కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.

## చినుకు.. వణుకు

- పలుచోట్ల భారీ వర్షం
- అన్నదాతల్లో తీవ్ర ఆందోళన


వర్షానికి నేలవాలిన వరి పంట

హనుమకొండ సబర్బన్, అక్టోబర్ 10 : అల్పపీడనం ప్రభావంతో గురువారం ఉమ్మడి జిల్లాలోని పలు చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షం కురవగా అన్నదాతల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. కాగా, ప్రస్తుతం జిల్లాలో లక్షా 50వేల ఎకరాల్లో వరి సాగు కాగా మరో 15-20 రోజుల్లో కోత దశలో ఉన్నాయి. ఈ తరుణంలో కురిసిన భారీ వర్షం వల్ల పొలాలు నేలవాలాయి. మరికొద్ది రోజుల్లో వర్షాలు పడొచ్చని హెచ్చరికలుండడంతో వరి కోతల సమయంలో వర్షాలు పడితే ఎలా అని ఆందోళన చెందుతున్నారు. వ్యాపారులు గిట్టుబాటు ధర చెల్లించే అవకాశాలు ఉండవని ఆవేదన చెందుతున్నారు. ఒకవైపు సన్నవడ్లకు ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించిన నేపథ్యంలో ఈ వర్షాల వల్ల వరి గింజలు నాణ్యత తగ్గొచ్చని రైతులు చెబుతున్నారు. వర్షం వల్ల బతుకమ్మ ఆడేందుకు పలుచోట్ల మహిళలు ఇబ్బంది పడ్డారు. పగలు ఎండ, ఓ వైపు వర్షం.. రాత్రి చలి ఉండడంతో భిన్నమైన వాతావరణం నెలకొంది.

## ఎంజీఎంలో విజయవంతంగా బ్రాంకోస్కోపీ శస్త్ర చికిత్స

- రెండున్నరేళ్ల బాలుడి ఊపిరితిత్తుల నుంచి వేరుశనగ పప్పు తొలగింపు


శస్త్రచికిత్స నిర్వహిస్తున్న డాక్టర్ వెంకటరత్నం బృందం

వరంగల్ చౌరస్తా, అక్టోబర్ 10: వరంగల్‌లోని ఎంజీఎం దవాఖాన చరిత్రలో మరో ఘనత చోటుచేసుకుంది. రెండు సంవత్సరాల ఆరు నెలల వయస్సున్న బాలుడికి అరుదైన, క్లిష్టమైన బ్రాంకోస్కోపీ శస్త్రచికిత్సను ఈఎన్‌టీ (చెవి, ముక్కు, గొంతు) విభాగం, అనస్థీషియా వైద్యుల బృందం విజయవంతంగా నిర్వహించింది. ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ చిలుక మురళి తెలిపిన వివరాల ప్రకారం ములుగు జిల్లా మల్లంపల్లి గ్రామానికి చెందిన బాలుడు అబ్దుల్ సమద్ వారం రోజులుగా దగ్గు, ఆయాసంతో బాధపడుతుండడంతో కుటుంబ సభ్యులు ఈ నెల 9న ఎంజీఎం ఆస్పత్రికి తీసుకొచ్చారు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఊపిరితిత్తుల్లో సమస్య ఉన్నట్లుగా గుర్తించారు. అనంతరం సీటీ స్కాన్ నిర్వహించి ఊపిరితిత్తుల్లో కుడి వైపున అత్యంత క్లిష్ట భాగంలో వేరుశగన పప్పు ఇరుక్కుపోయినట్లు గుర్తించారు. ఈఎన్‌టీ విభాగం మొదటి యూనిట్ డాక్టర్ వెంటకరత్నం బృందం, అనస్థీషియా డాక్టర్లు జాషువా, రాంలాల్ ఆధ్వర్యంలో బ్రాంకోస్కోపీ విధానంలో విజయవంతంగా శస్త్ర చికిత్స పూర్తి చేసి వేరుశనగ పప్పును బయటకు తీసి బాలుడి ప్రాణాలు కాపాడారు. అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన వైద్యుల బృందాన్ని ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ చిలుక మురళి, పలువురు విభాగాధిపతులు అభినందించారు. ఎంజీఎం చరిత్రలో బ్రాంకోస్కోపీ విధానంలో మొదటి శస్త్ర చికిత్స అని, ప్రైవేట్ దవాఖానలో రూ. 3 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. కాగా, వైద్య బృందానికి బాలుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.